ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో కేకులు కట్ చేసిన గులాబీ శ్రేణులు
- పాలమూరులో అంధుల పాఠశాల విద్యార్థులకు కేకు, పండ్లు పంపిణీ
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

పాలమూరు: పీయూలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

పేట పార్టీ జిల్లా కార్యాలయంలో కేట్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్/ పాలమూరు, జూలై 24: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏనుగొండలోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు కేకు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడామాజీ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్లు గణేశ్, అనంత్‌రెడ్డి, రాము, ప్రవీణ్, శివరాజ్, వినోద్ పాల్గొన్నారు.

పీయూలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

పాలమూరు, జూలై 24: పీయూలో బీఆర్‌ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, నాయకులు కేట్ కట్ చేశారు.కార్యక్రమంలో తిరుమలేశ్, తిమ్మప్పనాయుడు, కిషోర్, ఈశ్వర్, ప్రసాద్, రాజగోపాల్, మల్లేశ్ పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, జూలై 24: మాజీమంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో మక్తల్ టౌన్ అధ్యక్షుడు చిన్నహనుమంతు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి, పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, నా యకులు శంకర్, అన్వర్ హుస్సేన్, రవికుమార్ ఉన్నారు.

గిఫ్ట్‌ఏ స్మైల్ కింద గొడుగుల పంపిణీ

మూసాపపేట(అడ్డాకుల), జూలై 24 : వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం అడ్డాకులలో ఘనంగా నిర్వహించారు. ''గిఫ్ట్ ఏ స్మైల్'' కింద అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పంపిన గొడుగులను స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రంగన్నగౌడ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ వల్లే ఐటీరంగంలో అభివృద్ధి ..

నారాయణపేట, జూలై 24: ఘనంగా కేటీఆర్ జన్మ దినోత్సవాన్ని పేట పార్టీ కార్యాలయంలో జరుపుకొ న్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధానకార్యదర్శి చెన్నారెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగప్ప, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జగదీశ్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహమూద్ అన్సారీ, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), దేవరకద్ర, జూలై 24 : చిన్నచింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాల్లో బుధవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కోటరాము, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరీ, జెట్టి నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ఉన్నారు.

యువతకు రోల్ మోడల్ : ఆల

భూత్పూర్, జూలై 24 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాతమొల్గర శివారులో కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, జూలై 24: మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా జ రుపుకొన్నారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ నరెందర్, మాజీఎంపీపీ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జూలై 24: మండలంలోని పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బేగంపేట సమీపంలోని మ్యారీగోల్డ్ హోటల్‌లో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్‌విండ్ అధ్యక్షుడు పట్ల ప్రభాకర్‌రెడ్డి, లింగూనాయక్ పాల్గొన్నారు.

పాలమూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

దేవరకద్రలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలమూరు అంధుల పాఠశాలలో ..

మక్తల్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

పొల్కంపల్లి మాజీసర్పంచ్ సుదర్శన్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మూసాపేట, జూలై 24 : దేవరకద్ర మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పలువురిని పరామర్శించారు. మండలంలోని పొల్కంపల్లికి చెందిన మాజీసర్పంచ్ సుదర్శన్‌గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసి జిల్లా కేంద్రంలోని అతన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. అదే విధంగా నందిపేటకు చెందిన మాజీవైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి భార్యకు చికిత్సపొందుతున్న ఆమెను పరామర్శించారు. తాళ్లగడ్డకుచెందిన నారాయణగౌడ్ జిల్లాకేంద్రంలో చికిత్స పొందుతున్న అతన్ని పరామర్శించారు. మండలంలోని మినిగోనిపల్లికి చెందిన రామేశ్వర మ్మను పరామర్శించారు. ఆయనవెంట మాజీ జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, పాల్గొన్నారు.

పాతమొల్గర చెక్‌డ్యాంకు జలకల

భూత్పూర్, జూలై 24 : మండలంలోని పాతమొల్గర గ్రామంలో కొత్తగా నిర్మించిన చెక్‌డ్యాంలో నీళ్లు రావడంతో జలకల వచ్చింది. బుధవారం మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా చెక్‌డ్యాం పనులను పరిశీలించి చెక్‌డ్యాంలో నీళ్లురావడంతో ఆనందంతో పూలు జల్లి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందస్తుగా ఈ చెక్‌డ్యాంను రూ.2కోట్ల 26లక్షల50వేలతో మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమనేత కేసీఆర్ సహకారంతో పనులు త్వరితగతినా ప్రారంభించినందు వల్లనే పనులు పూర్తైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బాలకోటి, మాజీ వైస్‌ఎంపీపీ నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు ఆంజనేయులు పాల్గొన్నారు.

దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

ఊట్కూర్, జూలై 24: ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్య సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్య అన్నారు. బుధవారం ప్రభుత్వ దవాఖానను ఆకస్మిక తనిఖీచేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరాతీశారు. ప్రసవాల సం ఖ్య పెంచాలని, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు.

ఫార్మాకంపెనీలో టీబీపరీక్షలు

జడ్చర్ల, జూలై 24: జడ్చర్ల మండలంలోని పోలేపల్లి ఫార్మాసెజ్‌లోని ఎవర్టోజెన్ ఫార్మా కంపెనీలో బుధవారం టీబీ పరీక్షలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో కృష్ణ, డీటీసీవో డాక్టర్.రఫీక్ ఆధ్వర్యంలో పరీక్షలు చేశారు. జిల్లాలోని అన్ని కంపెనీలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

కార్యక్రమంలో సత్యప్రసాద్, ప్రేమ, యువరాజు, శ్రీధర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

మిడ్జిల్, జూలై 24: వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు. రికార్డులను, ల్యాబ్, మెడిసిన్, సిబ్బంది పనితీరును పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా ఉంటే వైద్యశిబిరం ఏ ర్పాటు చేయాలని చెప్పారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి శివకాంత్, సుభాష్ చంద్రబోస్ ఉన్నారు.

వైద్యకళాశాలలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, జూలై 24: ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న స్పెష లిస్ట్ డాక్టర్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన వైద్యులచే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. 14 ప్రొఫెసర్లు, 18 అసోసియేట్ ప్రొఫెసర్లు, 46 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 21సీనియర్ రెసిడెంట్లు, 15 ట్యూటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెండ్ పోస్టులకు ఎండీ, ఎంఎస్, పీజీ, డిగ్రీలో సాధించిన మార్కులు, ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్‌లో సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకుంటామని, ట్యూటర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు 31మార్చి 2025 నాటికి 45ఏండ్లలోపు ఉన్నవారు అర్హులని, ప్రొఫెసర్లకు నెలకు రూ.1.90వేలు, అసోసియేట్ ప్రొఫెసర్లకు రూ.1.50వేలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు రూ.1.25వేలు, సీనియర్ రెసిడెంట్లకు రూ.92,575, ట్యూటర్‌లకు రూ.55 వేల వేతనం ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు ఒరిజినల్ అకాడమిక్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, అకాడమిక్ సర్టిఫికెట్ల ఫొటో కాపీలతో ఈనెల 25 నుం చి ఆగస్టు 3వ తేదీలోపు మెడికల్ కాలేజీలో ని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Tangasala Bhagya Laxmi W/o Tangasala Balraju, age 50 years, Occ: Business, R/o H.No.3-6-64, Ravindra nagar, Mahabubnagar town & Dist., **Applicant / Borrower,** Tankasala Balaraju S/o T. Chinnaiah, age 55 years, Occ: Business, R/o H.No.3-6-64, Ravindranagar, Mahabubnagar town & Dist., **Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential plot No.49, admeasuring 89 Sq.Yrds., in block No.4, ward No.8, Sy.No.895, situated at Kurhini Shetty Colony, Mahabubnagar town, Mahabubnagar Dist., which is bounded as under; **East:** 20 Ft wide road, **West:** 20 Ft wide road, **North:** 15 Ft wide road, **South:** Plot No.50.

MALLIKARJUN B.A., LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kosgi Village కి చెందిన Male Mallesh S/o Male Ramulu, age 35 years, Occ: Business, R/o H.No.13-86/A, Mangali Street, Kosgi Vil.,& Mndl., Narayanpet Dist. **Applicant / Borrower,** (1) Male Ramulu S/o Mallaiah, age 60 years, Occ: Business, R/o H.No.13-86/A, Mangali Street, Kosgi Vil. & Mndl., Narayanpet Dist., (2) Male Chandrashekar S/o Mallaiah, age 54 years, Occ: Business, R/o H.No.13-98, Mangali Street, Kosgi Vil., & Mndl., Narayanpet Dist. **Co-Borrowers/ Prop.Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential unnumbered plot admeasuring 88.74 Sq.Yrds., in block No.11, situated at Kosgi Village Shivara of Kosgi mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Common wall of V. Bala Kistaiah, **West:** Road, **North:** Common wall of Doma Ramchander, **South:** 3.6 Ft. Seri Shaik Ahmed.

MALLIKARJUN B.A., LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణ, జూలై 24: గత కొన్ని రోజులుగా ముసురు వర్షాలు కురవడంతో నదీతీర ప్రాంత ప్రజలతో పాటు అన్నిగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎండీ నవీద్ తెలిపారు. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

వుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైనా దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

వుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఇసుక రీచ్‌లను పరిశీలిస్తూ ఉండాలి

మాగనూరు, జూలై 24: మండల లో ఏర్పాటు చేసిన ఇసుకరీచ్‌లను అ ప్పుడప్పుడు పరిశీలిస్తూ ఉండాలని నారాయణపేట జిల్లా రె వెన్యూ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధ వారం మండలంలోని వర్కూరు శివారులో ఏర్పాటు చేసిన ఇసుక రీచులను స్థానిక తాసీల్దార్ సతీశ్‌కుమార్, ఆర్ఐ శ్రీశైలంతో తనిఖీ చేశారు.

నేడు ఉద్యోగమేళా

పాలమూరు, జూలై 24: మహబూబ్‌నగర్‌లోని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో న్యూటౌన్ మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ వెనకాల ఉన్న పీఎంకేకే భవనంలో గురువారం ఉదయం10గంటలకు వివిధ కంపెనీల ఆధ్వర్యంలో 2,610 ఉద్యోగాల భర్తీకి ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి మైత్రిప్రియ తెలిపారు. ఇతర వివరాలకోసం సెల్ నెంబర్ 99485 68830, 95502 05227లను సంప్రదించాలని కోరారు.

డీఎస్సీ పరీక్షకు 60మంది గైర్హాజరు

పాలమూరు, జూలై 24: మహబూబ్‌నగర్‌లోని ఫాతిమా విద్యాలయం, జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం డీఎస్సీ పరీక్షలు టీజీఎస్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. మొదటి షిఫ్ట్‌లో 364మంది అభ్యర్థులకు 326మంది హాజరుకాగా, 38మంది గైర్హాజరయ్యారు. రెండో షిఫ్ట్‌లో 364మంది అభ్యర్థులకు 342 మంది హాజరుకాగా, 22మంది గైర్హాజరయ్యారు.

విద్యార్థిని అదృశ్యం: కేసు నమోదు

నవాబ్‌పేట, జూలై24: మండల కేంద్రానికి చెందిన మంత వర్షిత(20) అనే విద్యార్థిని అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మంత వర్షిత జిల్లా కేంద్రంలోని జేపీఎన్‌సీఈ కళాశాలలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. రోజు మాదిరిగానే ఈనెల 22న కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయి ఇప్పటి వరకు తిరిగి ఇంటికి రాలేదని ఎస్సై తెలిపారు. వీర్‌శెట్టిపల్లికి చెందిన వడ్డెఅరవింద్‌పై అనుమానం ఉన్నట్లు తెలిపారు. విద్యార్థి తల్లిశివలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కెనాల్ గండ్లకు మరమ్మతులు చేపట్టాలి

మాగనూరు, జూలై 24: మండల పరిధిలోని వర్కూర్, నేరడగం శివారులో పొలాల మధ్య వెళ్లిన సంగంబండ రిజర్వాయర్ రైట్ లోలెవెల్ కెనాల్ కాల్వకు భారీగా గండిపడిందని రైతులు తెలిపారు. దీంతో పక్కనేఉన్న పొలాల్లోకి వృథాగా నీరు పారుతున్నదన్నారు. అధికారుల దృష్టికి 15రోజుల కిందటే తీసుకెళ్లగా మరమ్మతులు చేయడంలేదన్నారు. వెంటనే మరమ్మతుపనులు చేపట్టాలని సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గుట్కా పాకెట్లు పట్టివేత

బాలానగర్, జూలై 24; రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లిలోని ఓ పరిశ్రమ సమీపంలోని కిరాణ దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్న నిషేధిత గుట్కాపాకెట్లను బుధవారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. రూ.1,080 విలువైన పాకెట్లను పట్టుకున్నట్లు తెలిపారు.

పంద్రాగస్టు వేడుకలకు విద్యార్థులు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం, జూలై 24: : ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తిలకించేందుకు ఈ ఏడాది ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) వలంటీర్లను కేంద్రం ఆహ్వానించింది. పీయూ పరిధిలో నలుగురు విద్యార్థులకు ఈ అరుదైన అవకాశం దక్కినట్లు పీయూ ఎన్ఎస్ఎస్‌కోఆర్డినేటర్‌డా.కె.ప్రవీణ తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎంవీఎ స్ డిగ్రీ, పీజీ కళాశాల, జడ్చర్ల బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వి.రాఘవేందర్, బి.రాజు, శైలజ, కె.నవ్యశ్రీ ఎంపికైన వారిలో ఉన్నారు.

అప్పిరెడ్డిపల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు

నారాయణపేటరూరల్, జూలై 24: పేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి, అమ్మిరెడ్డిపల్లి, బొమ్మన్‌పాడ్ గ్రామాల్లో బుధవారం జిల్లా న్యాయ సేవాసంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ పీపీ సురేశ్, అడ్వకేట్ రఘువీర్ యాదవ్ హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి

ఊట్కూర్ జెడ్పీ బాలుర పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

- పాఠశాలను సందర్శించిన కలెక్టర్

ఊట్కూర్, జూలై 24: విద్యార్థులు లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. వసతులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. తరగతుల వారీగా విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో ఉర్దూ మీడియం విద్యార్థులు వరండాలో విద్యాభ్యాసం చేస్తున్నారని స్థానికులు కలెక్టర్‌కు తెలుపడంతో పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలోకి మూడు తరగతులను సాయంత్రంలోగా మార్చాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, పీఆర్ ఏఈ జగత్‌చంద్రను తాసీల్దార్ మమత, హెచ్‌ఎం కుసుమ, సూపరింటెండెంట్ కొండన్న, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

దామరగిద్ద, జూలై 24: మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధ వారం మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్ని తనఖీ నిర్వహించి మహిళాసంఘాల సభ్యులతో మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ పనిముట్లుకొని కిరాయికి ఇవ్వడం, విస్తరాకుల తయారీ లాంటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల స భ్యులు ఉమాకేవిఎన్, భూదేవి పాల్గొన్నారు.

జిల్లాలో శిక్షల శాతం పెంచాలి

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జూలై 24: జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేపట్టి, కోర్టులో చార్జీషీటు దాఖలు చేయడం ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చేసి శిక్షల శాతం పెంచాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అక్రమ దందాలపై నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలన్నారు. సమావేశంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రాంలాల్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, ఎస్సైలు వెంకటేశ్వర్లు, కుర్మయ్య, మురళి ఉన్నారు.

సర్వే నెంబర్ 718లో సర్వే చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

హన్వాడ, జూలై 24: హన్వాడ సమీపంలోని సర్వే నెంబర్ 718లోని ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం ఆమె ఆ భూమిని పరిశీలించారు. వివరాలు తెలుసుకుని, హద్దులు ఏర్పాటు చేయాలని, నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం సల్లోనిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులతో ఆరా తీశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, తాసీల్దార్ కిష్టానాయక్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



రుద్రారంలో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

నవాబ్‌పేట, జూలై24: మండలంలోని రుద్రారం, లింగంపల్లి గ్రామాల్లో బుధవారం పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. అలంకరించిన బోనాలను పోచమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ ఊరేగించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు శేఖర్‌రెడ్డి, బాలకిష్టయ్య, తిరుపతయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాల దగ్ధం

మహబూబ్‌నగర్, జూలై 24: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని తక్షణమే బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

అర్ధరాత్రి అరెస్టులు సరికాదు

నారాయణపేట, జూలై 24: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరితే అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం తెలిపారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని అడిగితే అర్ధరాత్రి పోలీసులు అరెస్టులు చేయడం సరికాదన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 24: విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం తగదని పీవైఎల్ నాయకులు నరసింహ అన్నారు. బుధవారం శివకుమార్, బాలు, నరసింహులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు.

ఫిజికల్ డైరెక్టర్‌కు డాక్టరేట్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 24 : జడ్చర్ల మండలానికి చెందిన కోకో క్రీడాకారిణి సూరమోని రజనీ ఉస్మానియా యూనివర్సిటీనుంచి వ్యాయామ విద్యలో డాక్టరేట్ సాధించారు. సీనియర్‌ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో "ఎఫెక్ట్ ఆఫ్ ప్లైఓమెట్రిక్ ట్రైనింగ్ ఆన్‌ద సెలెక్టెడ్ మోటార్ ఎబిలిటీ ఎమాంగ్ కాలేజ్ బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ ఎట్ హైదరాబాద్ రీజియన్" అనే అంశంపై డాక్టరేట్ వరించినట్లు ఓయూ పరీక్షల విభాగం అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం TSWRDC వికారాబాద్ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

పాఠశాలల సమయానికి బస్సులు నడపాలి

- అసెంబ్లీలో ప్రస్తావించిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, జూలై 24: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల సమయం మారినందువల్ల నారాయణపేట జిల్లా పరిధిలో పాఠశాలల సమయానికి బస్సులు నడపాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాల్సిన సమయానికి గ్రామీణ ప్రాంతాల నుంచి బస్సులు లేక ఇబ్బందిపడుతున్నారని, పాఠశాలకు సమయానికి వెళ్లలేక, తరగతులు నష్టపోతున్నారని తెలిపారు. త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు.

నేడు మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

జడ్చర్ల, జూలై 24: జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మిపై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. చైర్‌పర్సన్ మున్సిపాలిటీలో ఒంటెద్దుపోకడలు పోతున్నారని ఆరోపిస్తూ గతంలో పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి చైర్‌పర్సన్‌పై ఆరోపణలు చేస్తూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జడ్చర్ల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలంటూ 18మంది కౌన్సిలర్లు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 25న జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలంటూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆటో బోల్తా ..

దామరగిద్ద, జూలై 24: మండల కేంద్రంలో ఆటో బోల్తా పడిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల కల్వర్టు రోడ్డులో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో కట్టెల లోడ్‌తో వస్తున్న మూడుచక్రాల ఆటో బోల్తా పడింది. ఇప్పటికైనా రోడ్డు, భవనాల శాఖ అధికారులు స్పందించి సదరు రోడ్డుకు పడిన గొయ్యిలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వస్థలాన్ని దున్నిన రైతు

మూసాపేట, జూలై 24 : మండలంలోని జానంపేటలో క్రీడాప్రాంగణ స్థలాన్ని బుధవారం పక్కపొలం రైతుట్రాక్టర్‌తో దున్నాడు. గతప్రభుత్వం ప్రతిగ్రామంలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయించారు. అయితే జానంపేట గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో దేవాదాయశాఖభూమిలో అప్పటి అధికారులు ఏర్పాటు చేయించారు. కాని పక్కపొలం రైతు తన స్థలంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేశారని బుధవారం దున్నేందుకు మొదలుపెట్టాడు. గ్రామస్తులు కార్యదర్శి మాధవికి సమాచారం అందించారు. దీంతో అమె దున్నడంను ఆపివేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులతో ఆ స్థలం తనదేనని ధృవీకరణ తీసుకొనిరావాలని సూచించినట్లు తెలిపారు.

బడ్జెట్‌లో బీసీలను విస్మరించిన కేంద్రం

జడ్చర్ల, జూలై 24: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలను విస్మరించిందని బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణయ్య అన్నారు. బుధవారం జడ్చర్లలోని బీసీసేన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఒక ప్రణాళిక ప్రకారమే బీజేపీ బీసీలను విస్మరించిందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగినబుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఔషధ మొక్కలతో ఎంతో ఉపయోగకరం

పాలమూరు, జూలై24 : ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్‌లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వారు రాజాపూర్, కూచూర్, వెన్నచేడ్, హన్వాడ, ఎదిర, షాషాబ్‌గుట్ట, సీసీకుంట, వేముల, ఆలూరు 10పాఠశాలలో బుధవారం డీఈవో రవీందర్ ఔషధ మొక్కలను అందజేశారు. పాఠశాలలో మెడిసిన్ గార్డెన్‌ను తయారు చేశామని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు తెలిపారు.

శునకాలకు కుటుంబ నియంత్రణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జూలై 24: జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలో కుక్కలకు కుటుంబ నియంత్రణ విధిగా చేపట్టాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం ఆమె మున్సిపాలిటీ పరిధిలోని జంతుజనన నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మున్సిపల్, పశుసంవర్ధకశాఖ అధికారులతో వీధి శునకాలకు (కుక్కలకు) జనన నియంత్రణ నిర్వహణపై వివరాలు సేకరించారు. రోజుకు పది శునకాలకు మాత్రమే కుటుంబ నియంత్రణ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలుపడంతో, 50వరకు చేపట్టాలని, జడ్చర్ల, భూత్పూరు మున్సిపాలిటీల్లోనూ నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు.

పట్టణంలో వరద ముంపు ప్రాంతాల సందర్శన

మహబూబ్‌నగర్ పట్టణంలోని వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం పర్యటించారు. రామయ్యబౌలి, మర్లు, శివశక్తినగర్‌లోని వరద నీళ్లు మళ్లే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పశుసంవర్ధక శాఖ జేడీ, ఏడీ, పుర కమిషనర్ ఉన్నారు.